అభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

- అన్ని వర్గాల నాయకులు సీఎం జగన్ వైపు
- చరిత్ర సృష్టిస్తున్న సీఎం జగన్
- జే జేలు పలుకుతున్న జనం



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పీఆర్కే

మాచర్ల: దేశ చరిత్రలో అంకితభావంతో అన్ని వర్గాలకు ప్రయోజనం కల్పించిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బాటలో నడుస్తూ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు ఘనమైన చరిత్ర కలిగిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ ప్రాంతంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దకు వచ్చారు. పట్టణంలో పీఆర్కే ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కొమ్మారెడ్డి చలమారెడ్డిలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కేలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అందులో భాగంగానే సంక్షేమ పథకాలు ఒక వైపు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. ఇంత చేసినా ప్రతిపక్షాలు ఏదో రకంగా దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. దీనిని తిప్పికొట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలన్నారు. మరోసారి సీఎం జగన్‌ని 2024 అధికారంలోకి తెచ్చుకోవాలని పీఆర్కే కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేస్తామన్నారు. సమష్టిగా ఎన్నికలు ఎదుర్కొని సీఎం జగన్‌ని తప్పనిసరిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైఎస్సార్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, తురక కిషోర్, బత్తుల ఏడుకొండలు, అబ్దుల్ జలీల్, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యరబోతుల శ్రీనివాసరావు, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కామనబోయిన కోటయ్య, లెదర్ పార్కు రాష్ట్ర డైరెక్టర్ బూదాల మరియమ్మ, బ్యూటిషియన్ రాష్ట్ర డైరెక్టర్ ఉప్పలపాటి జాని, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండురంగారావు, మాచర్ల మండల నాయకుడు బూడిద శ్రీను, జెడ్పీటీసీ మల్లుస్వామి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా కమిటీ మెంబర్ శేరెడ్డి గోపిరెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, రంగా చెన్నయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోలా శ్రీను, చిల్లంచర్ల సత్యం, పల్నాడు జిల్లా మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు షేక్ కరిముల్లా, ట్రాక్టర్ కరిముల్లా, మస్తాన్, షేక్ సుభాని, దస్తగిరి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, రామాంజనేయరెడ్డి, అన్నెం అనంతరావమ్మ, శంకర్, బత్తిన వేణు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. దివంగత నేత వైఎస్సార్ ఆశయాలను నెరవేర్చేందుకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్‌సీపీని ఏర్పాటు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులిహోర, స్వీట్లు పంపిణీ చేశారు.

పిడుగురాళ్ల: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల అభ్యున్నతి కోసం, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసం ఏర్పాటు చేసిందే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే ప్రజల మనసులో చెరగని స్థానం సంపాదించిందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో అఖండ మెజార్టీతో ప్రజలు రాజన్న బిడ్డ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు. దీంతో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసి ప్రజల మనసులో చెరగని ముద్రలా నిలిచారు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. రాబోయే ఎన్నికల్లో ప్రజలు మరింత మెజర్టీతో గెలిపిస్తారని చెప్పారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి, జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు కత్తెరపు వాసుదేవరరెడ్డి, పసుపులేటి ఆనందబాబు, జూలకంటి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చల్లగుండ్ల స్వామి, యోహోవా జాషువా, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, దాదినబోయిన ఏడుకొండలు, పుల్లారావు యాదవ్, రాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహానేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మండల పరిషత్ అధ్యక్షుడు



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త సుబ్బారావు, నాయకులు

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుంది



దాచేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

దాచేపల్లి : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టిస్తుందని మాజీ ఎమ్మెల్సీ టీజీవీ కృష్ణారెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం జరుపుకున్నారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ టీజీవీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేరుగా ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మునగా పున్నారావు, మాజీ జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మందపాటి రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల జాను, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మునగా నిమ్మయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వంగా పద్మావతి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, యువజన విభాగం మండలశాఖ అధ్యక్షుడు కాసర్ల నరసింహారెడ్డి, నాయకులు ఖాదర్ బాషా, వెంకటేశ్వర్లు, సైదారావు, జంపాల రెడ్డి, తిరుపతిరెడ్డి, సైదా, బుజ్జి, ఏసుపాదం, శ్రీనివాసరావు, డాడీ, తిరుపతయ్య, ఏర్రయ్య, కరుణాకర్, ధర్మదేవ్, వెంకటేశ్వర్లు, సింగరయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



దుర్గి: రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు పోషకులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను ముటుకూరు పశు వైద్యశాల పరిధిలోని వివిధ గ్రామాలలో పంపిణీ చేశారు. మంగళవారం మండలంలోని కంచరగుంట, ముటుకూరు, పోలేపల్లి, తేరాల గ్రామాలలో స్థానిక పశు వైద్యాధికారి వై.నాగవల్లి ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహాయకులు పశు పోషకులను కలిసి సంబంధిత కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగవల్లి మాట్లాడుతూ ఈ కార్డు వలన రైతులకు చాలా ఉపయోగాలున్నాయని, పశువులకు వేసిన టీకాల వివరాలు నమోదు చేస్తామని రైతులకు వివరించారు. పశువులకు సంబంధించి నట్టల నివారణ, గాలికుంటు, గొంతు వాపు, జబ్బ వాపు, బ్రూసిల్లా వ్యాధుల వివరాలు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా వైఎస్సార్ పశు బీమా పథకం నమోదు చేసుకొని రైతులు నష్టపోకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌ఏలు నీలిమ, నాగసాయి నాయక్, ఆఫీస్ సబార్డినేట్ సుధీర్, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు ఇంటి పట్టాల పంపిణీ



పిడుగురాళ్ల: పట్టణంలోని 16వ వార్డులో మహిళలకు ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 16వ వార్డు కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరరెడ్డి, వార్డు ఇన్‌చార్జి కత్తెరపు రాంగోపాల్ రెడ్డిలు పాల్గొని మహిళలకు ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహాయ సహకారాలతో వార్డులోని 23 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీస్ కవాత్



మాచవరం: మండలంలోని పలు గ్రామాల్లో పోలీస్ కవాత్ మంగళవారం మాచవరం పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ పోలీస్ కవాత్ నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలైన తురకపాలెం, కొత్తపాలెం, పిన్నెల్లి గ్రామాల్లో పోలీస్ కవాత్ నిర్వహించారు. పోలీసులు తుపాకులతో ఒక్కసారిగా భారీ సంఖ్యలో హాజరు కావడంతో గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో మాచవరం ఎస్‌ఐ అమీనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంపై అవగాహన



పిడుగురాళ్ల: బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అప్పుడే బిడ్డలకు పాలు అందుతాయని, వారూ ఆరోగ్యంగా ఉంటారని పిడుగురాళ్ల సీడీపీవో శ్రీవల్లి తెలిపారు. పట్టణంలోని మారుతీ నగర్‌లో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. చిన్నారులకు కూడా అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రసన్న కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

గురజాల : ఆడపిల్లలు, మహిళలు మంచి పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని వైద్యుడు బి.నితిన్ తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న ఆహారం ఎంతో బలవర్ధకమైనదన్నారు. గర్భిణులు, బాలింతలు ఈ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో షేక్ రుక్సానా సుల్తానా బేగం, సూపర్‌వైజర్లు వై.రత్నకుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి



కరపత్రాలు ఆవిష్కరించిన జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గోపాలరావు

పిడుగురాళ్ల: ఈ నెల 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని గుంటూరు బస్‌షెల్టర్ సెంటర్‌లో మంగళవారం రైతులు, కార్మికులు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక దేశవ్యాప్త పిలుపు మేరకు జిల్లా, మండల కేంద్రాల్లో జరిగే ర్యాలీలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగించిందని తెలిపారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని, అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తూ ప్రశ్నించిన వారిపై కేసులు, వేధింపులు సాగిస్తుందని, ప్రజాతంత్ర హక్కులకు, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం కోటేశ్వరరావు, బుంగ నాగేశ్వరరావు, ఎం.నరసింహారావు, కాటమ రాజు, హనుమంతు నాయక్, వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, యలమల శ్రీను, బొంట వెంకటేశ్వర్లు, అంబేపల్లి శ్రీను పాల్గొన్నారు.

అందుబాటులోకి బైపాస్ రోడ్డు

పిడుగురాళ్ల రూరల్: అద్దంకి–నార్కెట్‌పల్లి బైపాస్ రోడ్డు ఈనెల 15 నుంచి అందుబాటులోకి వస్తుందని పిడుగురాళ్ల పట్టణ సీఐ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. ఈనెల 15 నుంచి పట్టణంలో ట్రాఫిక్ ఆంక్షలు ఎత్తివేయడం జరుగుతుందని, బైపాస్ రోడ్డు వాడుకోవచ్చని, కార్లు, హెవీ వాహనాలు బైపాస్‌లో వెళ్లవచ్చని, దీని వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఉండదన్నారు. ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సైదులు



దాచేపల్లి : ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రామాపురంకి చెందిన రామ సైదులు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో సైదులుకి నియామక పత్రం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ తుడుం రమేష్ మాదిగ అందజేశారు. ఈ నెల 14న నరసరావుపేటలో జరిగే మాదిగ, ఉపకులాల చైతన్య సదస్సు విజయవంతం చేయాలని రమేష్ మాదిగ కోరారు. ఎమ్మార్పీఎస్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడిగా మందా సునీల్‌ని నియమించారు. లీగల్ సెల్ నేత ఇసుకల నాగరాజు, రాష్ట్ర నేత కందుల అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి



మాచర్ల రూరల్: కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపల్లి జంక్షన్ సమీపంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. మాచర్ల నుంచి నాగార్జున సాగర్ వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అటుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న సుమారు 60 ఏళ్లున్న కేతావత్ శంకర్ నాయక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో శంకర్ రోడ్డుపై పడి తలపగిలి అక్కడికక్కడే చనిపోయాడు. శంకర్ నాయక్ పట్టణంలోని వినాయకుని గుట్ట ప్రాంతంలో నివసిస్తున్నాడు. ఈ మేరకు విజయపురిసౌత్ ఎస్‌ఐ కొండారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోనే ఎస్సీలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలో పలువురు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పట్టణంలోని 17, 18 వార్డులకు చెందిన మందా యోహాను, చల్లగుండ్ల పాపారావు, మరియదాస్‌ల ఆధ్వర్యంలో సుమారు 45 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరందరికీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం పని చేసే పార్టీ అన్నారు. రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వారికి సముచిత స్థానం ఇప్పటికే కల్పించాం అన్నారు. భవిష్యత్‌లో కుడా వారి అభ్యున్నతికి అహర్నిశలు కష్ట పడతామన్నారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన మంద యోహాన్, చల్లగుండ్ల పాపారావు, మరియదాస్‌లు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, పట్టణ యూత్ కన్వీనర్ మందా సుధీర్, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవర రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ మందా జాషువా, ఆటో యూనియన్ నాయకుడు వెంకట్, మారీ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన



హెల్త్ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పీవీఆర్

రెంటచింతల: రాష్ట్ర ప్రజల సంక్షేమం..గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మకోట గ్రామంలో రూ.20.80 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.30 లక్షల మైనింగ్ నిధులతో నిర్మించిన షాదీఖానాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ ముస్లిం సోదరులకు షాదీఖాను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. మూరుమూల గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి సీఎం జగన్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన ఘనత ఒక్క సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికలలో మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా, మాచర్ల ఎమ్మెల్యేగా పీఆర్కేను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల బాలునాయక్, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ, మండల పార్టీ అధ్యక్షులు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మాజీ సర్పంచ్ పోట్ల ముత్తయ్య, పీఆర్‌డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, మెడికల్ ఆఫీసర్లు నర్రా కృష్ణారెడ్డి, కె.ప్రదీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.నరేంద్రారెడ్డి, ఎంపీటీసీలు షేక్ జానీబాషా, షేక్ సుభాన్‌బీ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిశెల పనుల పరిశీలన



వరికపూడిశెల పనుల పరిశీలనకు వచ్చిన నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

వెల్దుర్తి: పల్నాటి రైతులు ఏడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వరికపూడిశెల ఎత్తిపోతల పనులను పరిశీలించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులకు రైతులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వరికపూడిశెల ఎత్తిపోతల నిర్మాణ పనులు ప్రారంభం కావటంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎత్తిపోతల నిర్మాణానికి అటవీ, పర్యావరణ అనుమతులు తీసుకొచ్చి గత ఏడాది నవంబర్ 16న శంకుస్థాపన చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పైపులైన్ నిర్మాణం పనులను మంగళవారం వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే బ్రహ్మనాయుడులు పరిశీలనకు రావటంతో రైతులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ పెద మల్లుస్వామి, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురుబ్రహ్మం, రాష్ట్ర డైరెక్టర్లు కామనబోయిన కోటయ్య, ఉప్పలపాటి జాని, మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, మాజీ చైర్మన్‌లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పోలా శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు అల్లయ్య, బాలు నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఈఈ ప్రసాద్, డీఈ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గడపకు నాణ్యమైన వైద్యం

కారెంపూడి: వైద్యం కోసం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి గడపకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని దానికి అనుగుణంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లచే వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తోందని ఎంపీపీ బొమ్మిన సావిత్రి, జెడ్పీటీసీ షేక్ షఫీ అన్నారు. కారెంపూడిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్య వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్డులను పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 470 మంది డాక్టర్లకు చూపించుకొని ఉచితంగా మందులు పొందారు. కారెంపూడి పీహెచ్‌సీ డాక్టర్లు ఎం.రమ్య, కె.లక్ష్మీమౌనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ వై.లక్ష్మి, కె.వాసు, వైద్య సేవలు అందించారు. అలాగే ఆయుర్వేద డాక్టర్ కె.ఉదయలక్ష్మి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ కె.ప్రసాద్, సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌ఓలు మల్లయ్య, మస్తాన్, 104 సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలందించారు. గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీల, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణదాత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

మాజీ మంత్రి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్‌లు



సీఎం సహాయ నిధి చెక్కులందజేస్తున్న మాజీ మంత్రి అనిల్‌కుమార్, ప్రభుత్వ విప్ పీఆర్కే, పీవీఆర్

మాచర్ల: రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి అనారోగ్యానికి గురికాకుండా ఉండాలని, ప్రాణాలు కోల్పోకూడదని కోట్ల రూపాయలను ఆరోగ్య శ్రీకి కేటాయించటంతో పాటు, ఆరోగ్య శ్రీ పొందలేని వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులందించటం ఎంతో మంచి కార్యక్రమమని వైఎస్సార్‌సీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ కార్యాలయంలో 16 మందికి వారు రూ.16.87 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏనాడూ ప్రజల ఆరోగ్యం గురించి ప్రతిపక్షాలు పట్టించుకోలేదన్నారు. ఆరోగ్య శ్రీని రూ.25 లక్షలకు పెంచటంతో పాటు అనారోగ్యానికి గురై ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి నుంచి కోట్ల రూపాయలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు, పలువురు లబ్ధిదారుల కుటుంబాల వారు పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మాచర్ల: పురపాలక సంఘం, మెప్మా, స్వశక్తి రూరల్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రామాటాకీస్ ప్రాంతంలో నిరాశ్రయుల వసతి గృహంలో మెప్మా వారందించిన వాటర్ డిస్పెన్సరీని మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు అధికారి ఎం.సుబ్బారావు, నిర్వాహకులు, అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం సువర్ణ ప్రభ తదితరులున్నారు.

నేడు పల్నాటి వెంకన్న తిరునాళ్ల



గురజాల : పల్నాడు ప్రాంతంలో భక్తుల పాలిట కల్పవృక్షమై వేంచేసియున్న అలివేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం జరగనున్నాయి. పల్నాడు ప్రాంతంలో భక్తుల కొంగు బంగారంగా ప్రజలకు తిరుమల తిరుపతి వెంకన్నగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వెంకటేశ్వరస్వామి తిరునాళ్లకు సర్వం సిద్ధం చేశారు. నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరపురంలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి వారి తిరునాళ్లకు దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

గురజాల : ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని తహసీల్దార్ ఆశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షుడు కాశీవిశ్వనాథం, లక్ష్మయ్య, నాగేశ్వరరావు, తదితరులున్నారు.